అది గేయమైనా, సంపాదకీయమైనా ముల్లుతో కసుక్కున పొడిచినట్లే వుండేది ఆయన మాటల అమరిక!

# గజ్జల మల్లారెడ్డి

కవి గజ్జల మల్లారెడ్డి కన్నుమూశారంటే నమ్మశక్యం కాకుండా ఉంది. ఇంతలోనే అంత పని జరిగిపోయిందా? రెండు మూడు నెలల క్రితం టి.వి.లో మాట్లాడినాడు. ఇటీవలే "సాహిత్యనేత్రం" పత్రికలో సీమ బ్రతుకులపై - మాత్రా ఛందస్సులు వదిలిపెట్టి - వృత్తాలు వ్రాశాడు. టి.వి.లో ఆరోగ్యంగానే ఉన్నట్లు కనిపించాడు. సమవర్తికి మన ఆరోగ్య అనారోగ్యాలతో నిమిత్తం లేదనుకోండి. బహుశ మల్లారెడ్డికి భూమ్మీద నూకలు నిండుకొన్నాయి; దండధరుడు పాశం విసిరాడు; కనిపించని లోకాలకు తీసుకెళ్లాడు.

మల్లారెడ్డికి డిగ్రీలు ఏవీ లేవు - పేరు కొసన తగిలించుకోడానికి; కాని సంప్రదాయ సాహిత్యాన్ని చక్కగా అధ్యయనం చేశాడు. ఛందోవ్యాకరణ శాస్త్రాలను చేజిక్కించు కొన్నాడు. "చీకటిలో అరసున్నా లేద"ని ఆక్షేపించే పాతకాలపు పండితుల్ని ఒక ఆట పట్టించాడు. మాత్రా ఛందస్సులో గేయాలు వ్రాశాడు. ప్రాయికంగా త్రిశ్రగతిలో నడిచే ఆయన గేయాలు గజ్జల గుర్రంలా కదంతొక్కు తుంటాయి.

మల్లారెడ్డి జీవితాన్ని మూడు దశలుగా విభజించవచ్చు - మార్క్సిస్టు కవి మల్లారెడ్డి జర్నలిస్టు; మల్లారెడ్డి ; వేదాంతి మల్లారెడ్డి.

ఆయన కేవలం మార్క్సిస్టు మాత్రుడే కాదు. అవిభాజ్య కమ్యూనిస్టు పార్టీతో ప్రత్యక్ష సంబంధాలున్న వ్యక్తి. ఆయన తొలి కావ్యం 'మల్లారెడ్డి గేయాలు'. దీన్ని చూసి శ్రీశ్రీ వ్రాసిన లేఖ వివాదగ్రస్తమై కూర్చుంది. ఇంతకూ



శ్రీశ్రీ మల్లారెడ్డిని అగ్గించాడా, తగ్గించాడా? అనేదాన్ని తలకొకరీతిగా వాఖ్యానించు కొన్నారనుకోండి.

ఈ "మల్లారెడ్డి గేయాలే" మల్లారెడ్డికి కవిగా మంచి పాపులారిటిని తెచ్చిపెట్టాయి. ఆయనది ప్రధానంగా అధిక్షేప కవిత్వం. కవిత్వంలో లోతు వుండదు. అందమైన భావాల పొందిక ఉండదు. శబ్దార్థ చమత్కారాలకు కొదవ లేదు.

"నూటు బూటు నెక్కు టైలు
నెత్తినేమో బోడిగుండ్లు
ఈవినింగ్ క్లాపుల్లో
ఎంచక్కని మగవిధవలు"

అంటూ కాలేజి కుర్రకారును ఎగతాళి పట్టిస్తాడు.

ఆయన మార్క్సిస్టు భావజాలానికి భిన్నమైన సిద్ధాంత ధోరణి ఉన్నవాళ్లతో సామరస్యంగా మెలగడం ఆయన చేతగాదు. "తగవు ఎట్లా వస్తుంది జంగం దేవరా? అంటే - బిచ్చం బెట్టవే బొచ్చు ముండా! అన్న సామెత చందం ఆయన మనఃప్రవృత్తి.

కమ్యూనిస్టు పార్టీ చీలిపోయింది రెండుగా కాదు అప్పట్లో మూడుగా; మూడోది మావోయిస్టు పంథా. అరసం వాళ్లు చాలా మంది విరసం ఏర్పాటు చేసుకొన్నారు. ఒకసారి మల్లారెడ్డి కె.వి.యార్‌ను రెచ్చగొడుతూ, "రుక్కులు" అనే గేయంలో-

"ఇది మహా నాయకుని
ఎదలోన నినదించు
సరికొత్తభావాల
సంతలో ఒక వింత"

కొరవ 6 పేజీలో

# 40 వేల కోట్లు ఆరగించీ, దొరలవలె తిరుగుతున్న పబ్లిక్ ఇష్యూ ప్రమోటర్లు

దేశంలో ప్రైమరీ మార్కెట్ క్రమక్రమంగా అంతరించి పోతున్నది. పబ్లిక్ ఇష్యూల ద్వారా ప్రజల నుంచి వాటా ధనం స్వీకరించి పరిశ్రమలు స్థాపించే అవకాశాలు మృగ్యమై పోతున్నాయి. గత మూడేళ్ల నుంచి పబ్లిక్ ఇష్యూల పట్ల ప్రజలలో ఆదరణ పడిపోతూ వస్తున్నది. 1992 సంవత్సరంలో 6 వేలకు పైగా కంపెనీలు పబ్లిక్ ఇష్యూలు విడుదల చేసి, 40 వేల కోట్ల రూపాయలు ప్రజల నుంచి స్వీకరించాయి. కాని ఈ ఏడాదిలో 60 కంపెనీలైనా ఈ రూపంలో నిధులు సేకరించ గలవా అన్నది సందేహమే. ఒక్కసారిగా పరిస్థితి ఇంత తారుమారు కావడానికి కారణం – కంపెనీలు చేసిన దగా! 1991, 92, 93, 94 సంవత్సరాలలో పబ్లిక్ ఇష్యూకు వచ్చిన కొన్ని వేల కంపెనీలు అదృశ్యమై పోయాయి. కొన్నిటికి రిజిస్టర్డ్ ఆఫీసులు సైతం కన్పడడం లేదు. చాలా మంది అసలు ఫ్యాక్టరీలే కట్టలేదు. లిస్ట్ కానివి కూడా వున్నాయి. లిస్ట్ అయిన వాటిలోనూ 90 శాతం షేర్లు 15 పైసల నుంచి 3 రూపాయల లోపల తారాడు తున్నాయి. రూ.10 నుంచి రూ.15ల లోపు వున్న కంపెనీలు చాలా పరిమితం. వాటి సంఖ్యను వ్రేళ్ల మీద లెక్క పెట్టవచ్చు. పబ్లిక్ ఇష్యూలో అలాట్ అయి చేతికందిన షేర్ సర్టిఫికెట్లు చిత్తు కాగితాల వలె ప్రజల బీరువాలలో పడి మ్రగ్గుతున్నాయి.

ప్రపంచంలో ఏ దేశంలో కూడా ప్రైమరీ మార్కెట్‌లో ప్రజలను ఇంత సామూహికంగా దగా చేసిన సాదృశ్యం లేదు. కొన్ని కోట్ల మంది ప్రజలు కొన్ని వేల కోట్ల రూపాయలు నష్ట పోయారు. హర్షద్ మెహతా బూమ్ రోజులలో ప్రైమరీ మార్కెట్‌లో షేర్లు అలాట్

**షేర్‌కాలం**
**డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్**

అయితే – నెలలు తిరిగే సరికి రెండు మూడు రెట్లు లాభం వచ్చేది. ఆ ఆశతో షేర్ అంటే ఏమిటో తెలియని వారూ తమ ఇళ్లలో వున్నవన్నీ ఊడ్చి తెచ్చి పబ్లిక్ ఇష్యూలకు దరఖాస్తు చేశారు. బంగారు నగలు తాకట్టుపెట్టి మరీ షేర్లకు ఎగబడ్డారు. ఆ ఆశ దురాశగా మారి, చేతికి చిప్పలు వచ్చాయి.

ఈ డబ్బంతా 10 వేల మంది ప్రమోటర్ల చేతికి పోయింది. వారి నుంచి అండర్ రైటర్లు, బ్రోకర్లు, ప్రింటింగ్

కొరవ 6 పేజీలో


మా ఇంటి దివ్యజ్యోతి – మా ఆత్మబంధువు
పేద ప్రజల జీవనజ్యోతి
ఈనాటి మా అభివృద్ధికి కారకుడు

కె.వి.ఆర్.
కలవకూరు వెంకటరెడ్డిగారు

ఇరవై రెండవ వర్థంతి (20.7.97 తేది)
సందర్భంగా వారి పవిత్రాత్మకు
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.



కె.వి.ఆర్. బ్రదర్స్ అండ్ సన్స్

*నాగార్జున సంజాయిషీ!*

# అమలను నేను వద్దన లేదు- ఆమెకే నటన ఇష్టం లేదు!

**మద్రాసు సినిమా వార్తలు**

"అమల సినిమాలలో నటించవద్దని నేనెప్పుడూ చెప్పలేదు. మంచి పాత్ర ఉందని ఎవరైనా నిర్మాత వస్తే, తప్పకుండా ఒప్పుకోమని చాలా సార్లు చెప్పాను; కాని, పెళ్లయ్యాక సినిమాలలో ఇక నటించకూడదని అమల నిర్ణయించు కుందట" అన్నారు నాగార్జున "రక్షకుడు" సెట్‌లో.

### జూలై 31న "రక్షకుడు"

నాగార్జున, సుస్మితాసేన్, రఘువరన్, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, గిరీష్ కర్నాడ్, వడివేలు, కవిత నటించిన "రక్షకుడు" చిత్రం జూలై 31న విడుదల అవుతుంది. సంగీతం: ఎ.ఆర్. రెహమాన్. మాటలు: శ్రీరామకృష్ణ. దర్శకత్వం: ప్రవీణ్‌గాంధీ. ఈ సంస్థ తదుపరి చిత్రం "మదర్ ఇండియా "లో కూడా నాగార్జున హీరో.

### "లేడీ రిపోర్టర్"

ఆనంద్, బాబూమోహన్, తనికెళ్ల భరణి, ప్రవీణ్, గుండు హనుమంతరావు, నూతన్‌ప్రసాద్, ఐరన్‌లెగ్ శాస్త్రి, శ్రీలక్ష్మి, జయలలిత, బి. హైమావతి, జ్యోతి, మాలతి, విజయరాణి నటించే "లేడీ రిపోర్టర్" చిత్రానికి హీరోయిన్ ఎంపిక ఇంకా కాలేదు. మాటలు: జి. రామలక్ష్మి. సంగీతం: రాజ్. దర్శకత్వం: ఎస్.ఆర్. రాజా.

### అంజనా ప్రొడక్షన్స్

"ఆగస్ట నుంచి షూటింగ్," అన్నారు "ప్రేమించుకుందాం... రా"ఫేం జయంత్. ఈయన దర్శకత్వం వహించే అంజనా ప్రొడక్షన్స్ చిత్రంలో చిరంజీవి సరసన హీరా, రంభ నటిస్తారు. రచన: పరుచూరి సోదరులు.

### "శుభవార్త"

"సెప్టెంబరులో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు పి.ఎన్. రామచంద్రరావు. ఈయన దర్శకత్వం వహిస్తున్న "శుభవార్త" చిత్రంలో అర్జున్, సౌందర్య, కావ్య, సంగీత, శ్రీలక్ష్మి, కోట శ్రీనివాసరావు, వేలు, బ్రహ్మానందం, శ్రీహరి, నర్రా, చంద్రమోహన్, గుండు హనుమంతరావు నటిస్తున్నారు.



'రాశి' చిత్రంలో అజిత్, రంభ

# చచ్చు, పుచ్చు : చెలికాడు!

**చిత్రసమీక్ష**

**గిద్దలూరు గోపాలరావు**

పాత రోజుల్లో సభ్యత, సంస్కారం, నీతి నియమాలు పాటించే నిర్మాతలు, దర్శకులు తెలుగు సినిమా రంగంలో ఉండేవారు. ఆ రోజుల్లో, సినిమాలను ఆదర్శవంతమైన కథతో, ఒక హీరో, ఒక హీరోయిన్‌తో ఉదాత్తంగా నిర్మించేవారు. కానీ ఇప్పుడు సకుటుంబంగా చూడతగ్గ కథలు మరుగున పడిపోయాయి. ఒకహీరోకు ఇద్దరు హీరోయిన్లను జోడించి తైతక్కలాడించి వారి తిక్క కుదిరిన తర్వాత ఏదో ఒక కారణంతో ఒక హీరోయిను, హీరో నుంచి తప్పుకోవడాన్ని జరుపుతున్నారిప్పుడు. చిన్న చౌదరి అంజిరెడ్డి నిర్మాతగా శరత్ దర్శకత్వంలో తాజాగా రూపొందించిన "చెలికాడు" చిత్రంలో ఒక హీరోను నలుగురు హీరోయిన్లు జోరీగల్లా చుట్టు కున్నారు. ఈ ప్రపంచంలో ఆ హీరోను మించిన మొనగాడు, మగాడు మరెవ్వరూ దొరకనట్టు ఆ నలుగురు హీరోయిన్లూ అతడి కోసం కోసం ఆరాటపడతారు. అతని వెంటపడుతారు. చివరన ఆ హీరో ఒకే ఒక అమ్మాయినే పెళ్లి చేసుకుంటాడను కోండి!

"చెలికాడు" చిత్రానికి కథ, మాటలు సత్యమూర్తి వ్రాశాడు. కథ చౌకబారుగా, కల్మషంగా వుంది. మాటలు అఘోరించినట్లు వున్నాయి. ఈ రచయిత స్త్రీ జాతికి సంబంధించిన నీతి నియమాలతో, పవిత్రత, పాతివ్రత్యాలతో చెలగాట మాడాడు.

రామూ (వడ్డే నవీన్) ఒక పల్లెటూరు వాడు. చదువు రానివాడు, డబ్బులేనివాడు. బ్రతుకు తెరువుకోసం బస్తీకి వచ్చి తినుబండారాలు, టీ అమ్ముకొంటుంటాడు. అతని వ్యాపార స్థలానికి ఎదురుగా మేడ మీద శారద (రుచిత) నిర్మల (ప్రేమ), నికిత (హీరా) అనే ముగ్గురు అమ్మాయిలు వుంటారు. ఆ ముగ్గురూ చదువుకునేందుకు పల్లెటూరు నుంచి వచ్చి, ఒక వంట మనిషిని (లక్ష్మి) పెట్టుకొని ఆ మేడలో కాలం గడుపు తుంటారు. ఒకసారి ఆ ముగ్గురు అమ్మాయిలను రౌడీల బారినుంచి తప్పించటంతో రామూ వారి దృష్టిలో పడతాడు. అతనంటే ఆ ముగ్గురు అమ్మాయిలు యిష్ట పడతారు. అతని వెంట పడతారు. చదువు సంధ్యలు లేకుండా, పేదవాడుగా వున్న రామూను చెలికాడుగా భావించి తమలా

కొరవ 6 పేజీలో

# అన్నమయ్య వలె గోన గన్నమయ్యనూ ఆదరిస్తారని నాకు గట్టి నమ్మకం!

**కృష్ణంరాజు ఆశ**

"గోన గన్నారెడ్డి, విశాల నేత్రాలు చిత్రాలు తీయాలని కృష్ణంరాజుకు ఎంతో కాలంగా వుంది". తప్పకుండా తీస్తాను. ఇటీవల చిత్ర నిర్మాణ వ్యయం అనూహ్యంగా పెరిగింది. ఐనా, తీస్తాను. 'అన్నమయ్య' చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులు నా చిత్రాలనూ తప్పకుండా ఆదరిస్తారు. ముందు ఒక బిగ్ బడ్జెట్ చిత్రం తీయాలని వుంది. కథ కోసం వెతుకుతున్నాను. అది దొరికితే, ఇక చిత్ర నిర్మాణం మొదలెట్టాను. మన ప్రేక్షకులు ఎప్పుడూ కొత్తదనాన్నివాంఛిస్తారని నాకు బాగా నమ్మకం. ఆ ధైర్యంతోనే ముందంజ వేస్తాను" అన్నారు కృష్ణంరాజు.

### "యుద్ధ"

కన్నడం నుంచి తెలుగులోకి డబ్ చేయబడుతున్న చిత్రమిది; 'ఈనాడు టివి'లో "మీమాట... మీపాట," జెమినీ టీవీలో "నవరాగం", హైద్రాబాద్ దూరదర్శన్‌లో "రాగమాలిక" ప్రోగ్రాంలకు యాంకర్‌గా పరిచితురాలైన సునీత ఈ చిత్రంలో పాడటమేకాక, హీరోయిన్‌కు డబ్బింగ్ కూడా చెప్పింది. దేవరాజ్, లేఖ, అహన, డిస్కోశాంతి, శరత్ సక్సేనా, చరణ్‌రాజ్, అవినాశ్ పాల్గొన్నారు. మాటలు: రాజశేఖరరెడ్డి. సంగీతం: మనోహర్. దర్శకత్వం: కె.వి. రాజా.






